నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# మహబూబ్‌నగర్

నారాయణపేట

మంగళవారం 28 నవంబర్ 2023 TUESDAY, NOVEMBER 28, 2023 | MAHABUBNAGAR NARAYANPET | పేజీలు PAGES : 12



శ్రీశైలం ఆలయంలో దీపాలు వెలిగిస్తున్న మహిళలు

## కార్తీకశోభ

- శ్రీశైలం.. భక్తజన సందోహం
- శివ నామస్మరణతో మార్మోగిన శైవక్షేత్రం

11



# నేలనీడలే..

## కాంగ్రెస్ విధానాలు అభివృద్ధికి వినాశకాలే..

సమైక్య పాలనలో సంక్షోభంతో ఉపాధి కరువై జనం పట్నం బాట పట్టారు.. బతుకు బరువై ఆత్మహత్యలు చేసుకున్నారు. కానీ ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తర్వాత సీఎం కేసీఆర్ హయాంలో బంగారు తెలంగాణ దిశగా అడుగులు పడుతున్నాయి. వ్యవసాయం, ప్రాజెక్టులకు ప్రాధాన్యమివ్వడంతో సాగునీరు పుష్కలమై సాగు సంబురమైంది. ఎకరం భూమి ఉన్న రైతన్నలూ గుండెనిండా భరోసాతో కూరగాయలు, ఇతర పంటలు పండిస్తూ ఆనందంగా జీవిస్తున్నారు. అయితే ప్రస్తుతం జరుగుతున్న అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో రైతులపై కాంగ్రెస్ పగబట్టినట్లు మాట్లాడుతున్నది. గెలుపు కోసం సాధ్యంకాని హామీలను సైతం గుప్పిస్తున్నది. రేవంత్‌రెడ్డితోపాటు పలువురు నేతలు చేస్తున్న ప్రకటనలు మళ్లీ నాటి చీకటి రోజులను గుర్తుకు తెస్తున్నాయి. కాంగ్రెస్ విధానాలు అభివృద్ధికి వినాశకాలుగా మారనున్నాయి. వ్యవసాయ రంగం కుదేలై ఆహార భద్రతకు ముప్పు వాటిల్లే ప్రమాదం లేకపోలేదు. భూముల ధరలు పడిపోయి గ్రామీణ ఆర్థిక వ్యవస్థ భ్రష్టుపట్టే అవకాశం ఉన్నది. ఉపాధి కరువై రైతులు కూలీలుగా మారడంతోపాటు మళ్లా పట్నం బాట పట్టే అవకాశం లేకపోలేదు. మాగాణుల్లా మారిన భూములు మళ్లీ నెర్రెలు బారి రాష్ట్రంతోపాటు పాలమూరు గతం మాదిరి దుర్భిక్షంగా మారే అవకాశం ఉందన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

- నాగర్‌కర్నూల్, నవంబర్ 27 (నమస్తే తెలంగాణ)



- వ్యవసాయ రంగం కుదేలయ్యే అవకాశం
- ఆహార భద్రతకు ముప్పు వాటిల్లే ప్రమాదం
- నేలచూపులు చూడనున్న భూముల ధరలు
- భ్రష్టుపట్టనున్న గ్రామీణ ఆర్థిక వ్యవస్థ
- ఉపాధి కరువై కూలీలుగా మారనున్న రైతులు
- ఎన్కటి రోజుల మాదిరి మళ్లా పట్నం బాట
- రాష్ట్రంలోని రైతులపై పగబట్టిన కాంగ్రెస్

వివరాలు 5లో..




## కాంగ్రెసొస్తే తిప్పలే..

వివరాలు 6,7,8లో..

- 24 గంటల కరెంట్‌పై హస్తం నేతల అక్కసు
- ధరణి తీసేసి భూమాత తెస్తామని ప్రగల్భాలు
- కాంగ్రెస్ అర్థంపర్థంలేని వ్యాఖ్యలపై రైతన్న ఫైర్
- ఓటుతో రేవంత్‌కు బుద్ధి చెబుతామని అల్టిమేటం

కాంగ్రెస్ నాయకులు రోజుకో తీరున మాట్లాడుతున్నారు. అప్పుడే వ్యవసాయానికి 24 గంటల కరెంట్ అవసరం లేదని, మూడు గంటలిస్తే చాలని, ఈ సమయంలో 10 హెచ్‌పీ మోటర్లతో సాగునీరు పారించవచ్చని ఉచిత సలహాలు ఇస్తున్నారు. మరోవైపు ధరణిని తీసేసి బంగాళాఖాతంలో వేస్తామని ప్రగల్భాలు పలుకుతున్నారు. రైతుల సంక్షేమానికి తెలంగాణ ప్రభుత్వం పాటుపడుతుంటే జీర్ణించుకోలేని ఆ పార్టీ నాయకులు అర్థం పర్థం లేని మాటలు మాట్లాడుతున్నారని రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. రేవంత్‌కు ఓటుతో బుద్ధి చెబుతామని అల్టిమేటం జారీ చేశారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వం తమకు అండగా నిలిచిందని, మరోసారి ఆ పార్టీనే ఆదరిస్తామని ఉమ్మడి జిల్లాలోని కర్షకులు ముక్తకంఠంతో మద్దతు పలుకుతున్నారు.

- నెట్‌వర్క్ మహబూబ్‌నగర్, నవంబర్ 27 (నమస్తే తెలంగాణ)



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి శ్రీనివాస్‌గౌడ్

## చిచ్చు రేపుతున్న కాంగ్రెస్

- ప్రజల మధ్య మతవిద్వేషాలను రెచ్చగొడుతున్నారు..
- రైతుబంధును నిలిపి 'హస్తం' నాయకుల సంబురాలు
- ఓటర్లను పక్కా ప్లాన్‌తో మభ్యపెడుతున్న బీజేపీ
- అధికారంలో ఉన్న చోట బీసీలను సీఎం చేయడం లేదెందుకు?
- ఎక్సైజ్, క్రీడా శాఖల మంత్రి శ్రీనివాస్‌గౌడ్

వివరాలు 12లో..



8

## మిగిలింది ఒక్కరోజే..

- నేటితో ముగియనున్న ప్రచారం
- ఉమ్మడి జిల్లాలో క్యాంపెయిన్ జోరు
- ప్రచారంలో దూసుకెళ్తున్న బీఆర్‌ఎస్
- ఇంటింటికీ గులాబీ పార్టీశ్రేణులు
- విజయవంతమైన కేసీఆర్ సభలు
- కాంగ్రెస్, బీజేపీ రాష్ట్ర, జాతీయ స్థాయి నేతల హల్‌చల్
- తేలిపోయిన రెండు పార్టీల సభలు

అసెంబ్లీ ఎన్నికల ప్రచారానికి ఇంకా ఒక్కరోజు మాత్రమే గడువు మిగిలింది. మంగళ వారంతో ప్రచార ఘట్టం ముగియనున్నది. ఇప్పటికే ఉమ్మడి జిల్లాలో క్యాంపెయిన్ స్పీడప్ అందుకున్నది. బీఆర్‌ఎస్ శ్రేణులు గ్రామగామాన.. ఇంటింటికీ వెళ్లి ప్రచారం చేస్తున్నారు. మ్యానిఫెస్టోతోపాటు అభివృద్ధి, సంక్షేమాన్ని వివరిస్తున్నారు. ఇప్పటికే అధినేత, సీఎం కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభలు, మంత్రి కేటీఆర్ రోడ్ షో గ్రాండ్ సక్సెస్ అయ్యాయి. కాంగ్రెస్, బీజేపీ ఆధ్వర్యంలో నిర్వహించే సభలకు రాష్ట్ర, జాతీయ స్థాయి నేతలు, ఇతర రాష్ట్రాల సీఎంలు హాజరవుతున్నా జనాదరణ కరువై తేలిపోతున్నాయి.

- వనపర్తి, నవంబర్ 27 (నమస్తే తెలంగాణ)